సాక్షి
విజయనగరం

ఆదివారం । 18 । జూన్ । 2023



ప్రారంభానికి సిద్ధమైన వంతెన

పదకొండేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్న కిమ్మి - రుషింగి వంతెన పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధమైంది. - 8లో



పోలవరంతో కొండగండ్రేడును సస్యశ్యామలం చేస్తాం..

పోలవరం ప్రాజెక్టు పూర్తయితే కొండగండ్రేడు ప్రాంతం సస్యశ్యామలమవుతుందని జెడ్పీ చైర్మన్ తెలిపారు. - 8లో



అదుపు తప్పి కారుపై పడిన ట్రాక్టర్

జాతీయ రహదారి వద్ద కర్రల లోడుతూ వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి కారుపై బోల్తా పడింది. - 8లో



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

విజయనగరం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 8922255891 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
రాజాం	రూ. 580/-	నెల్లిమర్ల	రూ. 975/-
బొబ్బిలి	రూ.1,075/-	విజయనగరం	రూ. 810/-
చీపురుపల్లి	రూ. 890/-	శృంగవరపుకోట	రూ.1,130/-
గజపతి నగరం	రూ. 815/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

- ★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
- ★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
- ★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
- ★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

పైడితల్లి ఆలయ విస్తరణకు లైన్ క్లియర్



షాపుల వర్తకులకు బకాయిల చెక్కును అందజేస్తున్న ఈఓ సుధారాణి

విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లి అమ్మవారి చదురుగుడి విస్తరణకు లైన్ క్లియర్ అయిందని ఆలయ ఈఓ కె.ఎల్.సుధారాణి తెలిపారు. ఆలయానికి ఇరువైపులా ఉన్న నాలుగుషాపుల యజమానులకు పూర్తిస్థాయిలో బకాయిలు చెల్లించామన్నారు. ఆలయ ఆవరణలో షాపుల వర్తకులకు శనివారం రూ.25లక్షల36వేల311ల విలువైన చెక్కును ట్రస్ట్ బోర్డు ప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐటీఐ ప్రవేశాలకు 192 మంది ఎంపిక



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

విజయనగరం రూరల్: జిల్లాలోని పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లలో ప్రవేశాలకు నాలుగోరోజు శనివారం కౌన్సెలింగ్ సాగింది. 192 మందికి ప్రవేశాలు కల్పించినట్టు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ టీవీ గిరి తెలిపారు.

మట్టి పరీక్షలే పంటకు మూలం

- జిల్లాలో 33వేల నమూనాల సేకరణ లక్ష్యం
- జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు



మిందివలస గ్రామంలో మట్టి నమూనాలు తీయిస్తున్న జేడీ రామారావు

శృంగవరపుకోట: వ్యవసాయంలో మట్టి నమూనాలు చాలా కీలకమైనవి.. మట్టి సారం, పోషకాల శాతం, ఎటువంటి పంటలు పండించాలి.. ఎరువులు ఎంత మోతాదులో వేయాలి అన్న ప్రతి అంశం తెలుస్తుందని జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు తెలిపారు. కొత్తవలస మండలం మిందివలస గ్రామంలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) ఈకేవైసీ, మట్టి నమూనాలు అంశాలపై క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ ఉద్యోగుల పనితీరును శనివారం సమీక్షించారు. ఏడీ ఎల్.విజయ, ఏఓ మాధురితో కలిసి రైతులతో మాట్లాడారు. పీఎం కిసాన్ రాని రైతులు ఈకేవైసీ చేయించుకోవాలని, ప్రతి రైతు మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు చేయించుకోవాలని, నేలలో ఉన్న పోషకాలను బట్టి ఎరువుల యాజమాన్యం, పురుగు మందుల యాజమాన్యం నిర్వహించి దిగుబడులు సాధించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 33వేల మట్టి నమూనాలు సేకరించడం లక్ష్యంగా నిర్ణయించామని చెప్పారు. కార్యక్రమంలో ఏఈఓ గణేష్, హెచ్.ఎ.దుర్గారావు, రవిప్రకాష్ పాల్గొన్నారు.

నేడు రెండో ఎంఈఓ పోస్టుల భర్తీకి కౌన్సెలింగ్

విజయనగరం ఫూల్‌బాగ్: జిల్లా వ్యాప్తంగా రెండో ఎంఈఓ ఖాళీలను బదిలీ పద్ధతిలో భర్తీ చేసేందుకు ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహిస్తామని డీఈఓ బి.లింగేశ్వరరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సీనియారిటీ జాబితాను జిల్లా విద్యాశాఖాధికారి, విజయనగరం వెబ్‌సైట్‌లో పొందుపర్చామన్నారు. జాబితాలో పేరు ఉన్న మండల విద్యాశాఖాధికారులు/ప్రధానోపాధ్యాయులు ఉదయం 11 గంటలకు విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని కోరారు.

విద్యార్థుల చదువులే రాష్ట్రానికి పెట్టుబడి

- ప్రతి విద్యార్థి ఓ ఆణిముత్యం కావాలి
- సమాజ వికాసంలో ఉపాధ్యాయులదే ప్రధాన భూమిక
- విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ
- జిల్లాస్థాయి ప్రతిభావంతులకు అవార్డుల ప్రదానం
- జగనన్న ఆణిముత్యాలు కింద నగదు, ప్రశంసాపత్రాలు అందజేత



జగనన్న ఆణిముత్యాలు కింద బాలికతో పాటు తల్లిదండ్రులు, హెచ్ఎంను సత్కరిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, రాజాం ఎమ్మెల్యే జోగులు, కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం ఫూల్‌బాగ్:

విద్యార్థుల చదువులే రాష్ట్రానికి పెట్టుబడిగా భావిస్తూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని, బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయిస్తున్నారని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. విజయనగరం జిల్లాస్థాయిలో పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 'జగనన్న ఆణిముత్యాలు' కింద విజయనగరం కస్పా హైస్కూల్‌లో శనివారం సత్కరించారు. నగదుబహుమతులతో పాటు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు చదువు చెప్పిన ఉపాధ్యాయులు, అధ్యాపకులను సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాశాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ఫలితాల సాధనకు, భవిష్యత్తును బంగారుమయం చేసేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలను అమలుచేస్తోందన్నారు. ఒక విద్యార్థి బాగా చదువుకొని అభివృద్ధి చెందితే ఆ కుటుంబం బాగుపడుతుందన్నారు. ఆ విద్యార్థి చదివిన పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు వస్తుందని, విద్యార్థులకు స్ఫూర్తివంతమవుతుందన్నారు. మన రాష్ట్రంలో విద్యారంగంలో జరుగుతున్న అభివృద్ధిని అధ్యయనం చేసేందుకు ఇతర రాష్ట్రాల వారు రావడం శుభపరిణామంగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందకే గతంలో ఎన్నడూ లేనివిధంగా నగదు బహుమతులతో ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఇద్దరు విద్యార్థులకు సమాన మార్కులు వస్తే నగదును పంచకుండా ఇద్దరికీ వేర్వేరుగా నగదు బహుమతిని అందజేస్తున్నామని తెలిపారు. ప్రతిఒక్కరూ ఆణిముత్యం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. మన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దే బృహత్తర క్రతువును సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో ముద్రించిన పాఠ్యపుస్తకాలు అందజేసినట్టు వెల్లడించారు. పేద కుటుంబాల విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తీర్చిదిద్ది, సమాజ వికాసానికి దోహదపడాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యకోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు భాగస్వాములై విద్యాభివృద్ధికి తమవంతు కృషి చేయాలన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి బొత్ససత్యనారాయణ

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ పేద, ధనిక తారతమ్యంను చదువుతోనే రూపుమాపవచ్చన్న ఉద్దేశంతో విద్యాపరంగా అనేక సంస్కరణలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్నారన్నారు. పిల్లలను చదివించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటోందన్నారు. అమ్మఒడి, జగనన్న విద్యాకానుకలు, వసతి దీవెన, విద్యాదీవెన, జగనన్న గోరుముద్ద వంటి పథకాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపతున్నట్టు వెల్లడించారు. వైఎస్సార్ కంటి వెలుగు కింద ప్రతి విద్యార్థికి పరీక్షలు జరిపి చదువుకు చూపు ఆటంకం కలగకుండా కళ్లద్దాలను ఉచితంగా అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలే కారణమన్నారు.
- కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో లక్షా45 వేల మంది పిల్లలకు జగనన్న విద్యా కానుకలు అందజేసినట్టు వెల్లడించారు. నాడు-నేడు పనులతో దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా సర్కారు బడులను అందంగా, ఆహ్లాదంగా తీర్చిదిద్దుతున్నట్టు వెల్లడించారు. చదువుకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పిల్లల ఆరోగ్యం కోసం అమలుచేస్తున్న జగనన్న గోరుముద్ద , రాగి జావను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నగదు పురస్కారాల ప్రదానం

పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి... మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు వరుసగా రూ.50,000, రూ.30,000, రూ.15,000 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, డిప్యూటీస్పీకర్ కోలగట్ల, కలెక్టర్ నాగలక్ష్మి, డీఈఓ లింగేశ్వరరెడ్డితో కలిసి మంత్రి బొత్స అందజేశారు. పాఠశాల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలను కలుపుకొని మొత్తంగా 330 మంది విద్యార్థులకు రూ.46 లక్షల 28వేలును నగదు పురస్కారాలుగా అందజేసినట్టు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, అవార్డులు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

థాంక్యూ జగనన్న



నా పేరు లెంక నందివర్ధన్ నాయుడు. నెల్లిమర్లలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపు చదివాను. 1000కి 980 మార్కులు వచ్చాయి. దీనికి అధ్యాపకుల ఉత్తమ బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణం. మాలాంటి పేద కుటుంబాల పిల్లలు చదువుకునే సరస్వతీ నిలయాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది, ప్రమాణాలతో కూడిన విద్యాబోధన అందించేందుకు నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు ముందుగా థాంక్స్ చెబుతున్నా. ఇప్పుడు రూ.50వేలు ప్రోత్సాహకాన్ని అందజేసి మా తల్లిదండ్రులు రామలక్ష్మి, తమ్మినాయుడుతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్‌ను సత్కరించడం ఆనందంగాంది. భవిష్యత్తులో చదువులో రాణిస్తాను. జగనన్న నమ్మకాన్ని నిలబెడతా.

చదువుపై ఆసక్తి పెరిగింది



చదువుతోనే పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితి మారుతుందని సీఎం జగన్మోహన్‌రెడ్డి నమ్ముతున్నారు. మా చదువులకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. ఆర్థిక కష్టాలు లేకుండా చూస్తున్నారు. పేద పిల్లలు చదువుకునే బడులను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఉపాధ్యాయులు చక్కగా బోధించడం, చదువుకునేందుకు అనువుగా పాఠశాల పరిసరాలు ఉండడం వల్లే పదో తరగతిలో 600కు 588 మార్కులు సాధించాను. ఈ రోజు రూ.50వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందుకున్నాను. చాలా ఆనందంగా ఉంది. మరింత స్ఫూర్తితో చదువులో రాణిస్తాను. లక్ష్యాన్ని చేరుకుంటాను.

– లెంక జగదీష్, పొగిరి జెడ్పీహైస్కూల్, రాజాం మండలం

ప్రోత్సాహం.. సంతోషం...



గతంలో మా స్కూల్‌లో సరిపడా మరుగుదొడ్లు ఉండేవి కాదు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక నాడు-నేడు పనులతో బడి రూపురేఖలనే మార్చారు. చదువుకునేందుకు వీలుగా తీర్చిదిద్దారు. సబ్జెక్టు టీచర్లను నియమించారు. విద్యార్థులందరం చక్కగా చదువుకున్నాం. పదో తరగతిలో 541 మార్కులు సాధించాను. ఈ రోజు 'జగనన్న ఆణిముత్యాలు'లో ఎంపికయ్యాను. గతంలో ఎన్నడూ లేనివిధంగా నగదుబహుమతులతో ప్రోత్సహించడం ఆనందంగా ఉంది. ప్రభుత్వ నిర్ణయంతో పాఠశాలల విద్యార్థుల్లో చదువులో పోటీ పెరుగుతుంది. భవిష్యత్తు బాగుంటుంది.

– వలిరెడ్డి గీత, జీటీడబ్ల్యూఏ హైస్కూల్, మహారాణిపేట, విజయనగరం



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

సాక్షి మీడియా గ్రూప్, ఆర్‌సీ ఎగ్జామ్స్ సంస్థ సంయుక్త నిర్వహణలో

25న గ్రూప్-2 ఉద్యోగ పరీక్షలపై
ఉచిత అవగాహన సదస్సు

- టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన వారికి నగదు, స్టడీ మెటీరియల్ అందజేత

విజయనగరం అర్బన్: రాష్ట్రంలో భారీ ఎత్తున గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దాదాపు వెయ్యి పోస్టుల వరకు గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో గ్రామీణ విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'సాక్షి ఎడ్యుకేషన్.కాం' రాష్ట్రంలోని ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ ఆర్.సీ.ఎగ్జామ్స్ కలిసి ఉచిత అవగాహన సదస్సును నిర్వహిస్తోంది. పట్టణంలోని మూడులాంతర్ల జంక్షన్ సమీపాన హోటల్ ఆనంద్ గ్రేండ్ ఫోర్ట్ లో ఈ నెల 25వ తేదీ ఉదయం 9.00 గంటల నుంచి 12.30 వరకు ఈ సదస్సును చేపడుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోటీపరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు 'సాక్షి ఎడ్యుకేషన్.కాం' తోడుగా ఉంటున్న విషయం తెలిసిందే.

లెజండరీ ఫ్యాకల్టీతో...

ఈ అవగాహన సదస్సుకు రాష్ట్రంలోనే లెజండరీ ఫ్యాకల్టీలైన బి.కృష్ణారెడ్డి (పాలిటిక్స్), అబ్దుల్ కరీం (హిస్టరీ), సి.హరికృష్ణ (సైన్స్ అండ్ టెక్నాలజీ), ఎండీ పాషా (ఎకానమీ), ప్రొఫెసర్ చింతా గణేష్ (సోషియాలజీ), మట్టపల్లి రాఘవేంద్ర (కరెంట్ అఫైర్స్), శంకర్ రెడ్డి (మెంటల్ ఎబిలిటీ), జల్లు సద్గుణరావు (జాగ్రఫీ) లాంటి లెజండరీ ఫ్యాకల్టీలు హాజరుకానున్నారు. అవగాహన సదస్సుతోపాటు.. అదే రోజు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తోంది. ఈ పరీక్షలో మంచి ప్రతిభ కనబర్చిన జిల్లా అభ్యర్థులకు నగదు బహుమతులు, ప్రామాణిక స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నారు. త్వరలోనే వెయ్యికి పైగా గ్రూప్-2 ఉద్యోగాలకు నోటిఫికేషన్ రానుండటం ... దీనికి తోడు గ్రూప్-2కు కొత్త సిలబస్‌ను ప్రకటించిన నేపథ్యంలో ఈ అవగాహన సదస్సులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. అవగాహన సదస్సు, టాలెంట్ టెస్ట్‌కు హాజరయ్యే విద్యార్థులు ముందుగా సెల్: 89850 94499 నంబర్‌కు తమపేరు, ఫోన్ నెంబర్, జిల్లా వివరాలను వాట్సప్‌లో పంపాలి.

ఉచిత అవగాహన సదస్సు తేదీ:
ఈ నెల 25

వేదిక:
హోటల్ ఆనంద్ గ్రాండ్ ఫోర్ట్, ఏ.జీ.రోడ్, మూడు లాంతర్ల జంక్షన్, విజయనగరం

సమయం:
ఉదయం 9 నుంచి 12.30 గంటల వరకు

వివరాలు పంపించాల్సిన ఫోన్ నంబర్: 89850 94499

సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలు



రిజిస్ట్రేషన్ పక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

గంట్యాడ: సచివాలయాల్లో అందుబాటులోకి వచ్చే భూముల రిజిస్ట్రేషన్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. గంట్యాడ మండలం నరవ గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషన్ పక్రియను కలెక్టర్ శనివారం పరిశీలించారు. గ్రామానికి చెందిన పిఠాపురం లక్ష్మి ఇంటి తనఖా రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించారు. అనంతరం ఆమెకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో ఊరిలోనే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. జిల్లాలో 118 సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు పొందవచ్చని చెప్పారు. సచివాలయాల్లో అన్ని రకాల దస్తావేజులు, వ్యవసాయ భూములు, వీలునామాలు, దత్త త మొదలైన రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని తెలిపారు. ఈసీలు కూడా పొందవచ్చన్నారు. కార్యక్రమంలో జేసీ మయూర్ అశోక్, ఆర్డీఓ సూర్యకళ, జిల్లా రిజిస్ట్రార్ ఎ.వి.కుమారి, సబ్‌రిజిస్ట్రార్ లక్ష్మణరావు, తహసీల్దార్ ప్రసన్న రాఘవ, డిప్యూటీ తహసీల్దార్ సర్దకుమార్, తదితరులు పాల్గొన్నారు.

SRI RAMANUJA JUNIOR COLLEGE
... A Temple For Learning

Admissions open for Long Term NEET-2024 and NEET-2025



NEET-2023 TOPPERS
Prabhav Chakka
Marks : 624 / 720
Registation No.230410572224


Aabid Khan
Marks: 622 / 720
Registation No.230411609852

- 50% of our students got qualified in NEET 2023
- Two out of Eleven scored 622+
- 4 to join in Category B

SCORED 176/180 in PHYSICS

OUR ACHIEVEMENTS
22% in Medical Colleges

Teaching by 'unarguably' THE BEST FACULTY of VISAKHAPATNAM



Faculty of Zoology, Experience of 45 Years | Faculty of Botany, Experience of 43 Years | Sri. N.Rangaji, Faculty of Physics, Experience of 42 Years | M.Sc Chemistry, Experience of 25 Years | Faculty of Chemistry, Experience of 20 Years | Sri. Eswara Rao, Faculty of Physics, Experience of 21 Years

UNIQUE FEATURES
- "Stress-Free" Education
- AC Campus and Hostels for Boys & Girls

Register soon
Limited seats Only

OPENING HOURS : Monday to Saturday : 8:00 am to 8:00 pm
Sunday : 9:00 a m to 6:00 Pm

Plot No. 4, Doctors Colony, Peda Waltair, Visakhapatnam
srvm.edu@gmail.com www.sriramanuja.in
98030 89089
89199 35040

క్లుప్తంగా

జాతీయ కాన్ఫరెన్స్‌లో మన ఎమ్మెల్సీలు



జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్సీలు సూర్యనారాయణరాజు, రఘురాజు

విజయనగరం/నెల్లిమర్ల రూరల్: జాతీయ స్థాయిలో ముంబై వేదికగా జరిగిన కాన్ఫరెన్స్‌లో విజయనగరం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు డాక్టర్ పివివి.సూర్యనారాయణరాజు, ఇందుకూరి రఘురాజు పాల్గొన్నారు. జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు జరిగిన సదస్సులో నియోజకవర్గ అభివృద్ధి సాధనకు మెలకువలు, మార్గాలు, ప్రజలు ఆశించే స్థాయిలో సేవలందించటం, ప్రభుత్వ అధికారులకు సహకరించటం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

అదుపు తప్పి కారుపై పడ్డ ట్రాక్టర్



కారు ముందు భాగంపై పడిన ట్రాక్టర్ కర్రల లోడు

గజపతినగరం : స్థానిక జాతీయ రహదారి వద్ద కర్రల లోడుతూ వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి కారుపై బోల్తా పడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. జాతీయ రహదారిలో గోతులు ఏర్పడడంతో ట్రాక్టర్ అదుపు తప్పి రహదారి గుండా ప్రయాణిస్తున్న కారుపై పడింది. దీంతో కారు కొంత భాగం దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కారులో ఉన్న వారు సురక్షితంగా బయట పడ్డారు. విషయాన్ని తెలుసుకున్న గజపతినగరం పోలీసులు రహదారిలో బోల్తా పడిన ట్రాక్టర్‌ను పక్కకు నెట్టించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

పట్టుబడిన బియ్యం



రేషన్ బియ్యంతో సీజ్ చేసిన ఆటో వద్ద అధికారులు

శృంగవరపుకోట : కొత్తవలస మండలంలోని ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. ముసిరాం బీసీ కాలనీ నుంచి ఆటోలో దేవరాపల్లికి బియ్యం తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో కొత్తవలస సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ రమేష్ తన సహచర ఉద్యోగులతో కలిసి ఆటోను అడ్డుకుని 3.20 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని సీజ్ చేశారు. బియ్యం రవాణా చేస్తున్న గాలి ఉమామహేశ్వరరావుపై 6ఏ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. సీజ్ చేసిన బియ్యం కొత్తవలస ఎంఎల్ఎస్ పాయింట్‌కు అప్పగించామని వివరించారు. వీఆర్‌వో శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శి అనూష తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధమైన... కిమ్మి - రుషింగి వంతెన

- పూర్తయిన వంతెన పనులు
- 11 ఏళ్ల తరువాత వైఎస్సార్‌సీపీ చొరవతో పనులు పూర్తి
- రూ.29.5 కోట్ల నాబార్డు నిధులతో చేపట్టిన పనులు
- జూలైలో వాడుకలోకి రానున్న వంతెన



అందుబాటులోకి రానున్న కిమ్మి - రుషింగి వంతెన



వంతెనకు ఇరువైపులా జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనులు

వీరఘట్టం: పదకొండేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్న కిమ్మి - రుషింగి వంతెన పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధమైంది. రెండు నెలల కిందట వంతెన పనులు పూర్తి కాగా వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రోడ్డును కొద్ది రోజులు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ పనులు కూడా చివర దశకు చేరుకున్నాయి. మరో వారం రోజుల్లో రోడ్డు పనులు పూర్తి కానున్నాయని, జూలై నెలలో వాడుకలోకి వస్తుందని ఆర్అండ్‌బీ అధికారులు తెలిపారు. వీరఘట్టం - వంగర మండలాల మధ్య కిమ్మి, రుషింగి గ్రామాలకు అనుసంధానం చేస్తూ నాగావళి నదిపై 2012లో రూ.29.5 కోట్ల నాబార్డు నిధులతో కిమ్మి - రుషింగి బ్రిడ్జి పనులు చేపట్టారు. అప్పటి నుండి చేపడుతున్న పనులు ఈ ఏడాది కొలిక్కి వచ్చాయి. తమ ఆశల సౌధం సిద్ధమవుతుండడంతో ఈ రెండు మండలాల సంబరపడుతున్నారు. రెండు నెలల క్రితం వంతెన నిర్మాణం పూర్తి కావడంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, ఆటోలు వంతెన పైనుండి ప్రయాణాలు చేస్తున్నారు. వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రోడ్డు పనులు జరుగుతుండడంతో పాదచారులకు తప్ప వాహన ప్రయాణాలు నిలిచిపోయాయి. అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి చేసి వంతెనను వాడుకలోకి తీసుకువచ్చేందుకు అధికారులు పనుల్లో వేగం పెంచారు.

ఇదీ కిమ్మి–రుషింగి చరిత్ర

నాగావళి నదిలో కిమ్మి - రుషింగి గ్రామాల మధ్య 2008లో జరిగిన పడవ ప్రమాదం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ విషాద ఘటనకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. ఈ ప్రాంతంలో వంతెన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అనుకున్నట్లుగానే అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. వైఎస్సార్ మరణానంతరం అప్పటి సీఎం నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి రూ.29.5 కోట్లు నాబార్డు నిధులు మంజూరు చేశారు. 2012లో శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చినపుడు కొత్తూరు మండలంలో రిమోట్ శంకుస్థాపన చేశారు. తర్వాత పనులు ప్రారంభమయ్యాయి. అయితే 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధి చూపకపోవడంతో కిమ్మి - రుషింగి వంతెన పనుల్లో వేగం తగ్గింది. తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వంతెన నిర్మాణంపై దృష్టి సారించడంతో పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేసింది. ఈ నాలుగేళ్లలో మిగిలిన వంతెన పిల్లర్లు, శ్లాబు పనుల్లో వేగం పెంచి వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసింది. ప్రస్తుతం జరుగుతున్న అప్రోచ్ రోడ్డుతో పాటు వంతెనకు పెయింటింగ్స్ వేస్తే ఇక గుమ్మడి కాయ కొట్టేయవచ్చునని అధికారులు చెబుతున్నారు.

ఇలా వంతెన నిర్మాణం

వంతెన నిర్మాణానికి 2 అపార్టుమెంట్లు, 15 ఫిల్లర్లు, 16 శ్లాబులతో డిజైన్ చేశారు. 2014 మార్చి నాటికి పనులు పూర్తి చేయాల్సి ఉంది. అయితే అప్పటికి 75 శాతం పనులు పూర్తయినప్పటికీ 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగలేదు. తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చొరవతో నేడు పనులు పూర్తయ్యాయి. జూలై నెలలో వంతెనను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ప్రారంభానికి సిద్ధం

కిమ్మి - రుషింగి వంతెన పనులు రెండు నెలల క్రితం పూర్తయ్యాయి. వంతెన ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ప్రస్తుతం అప్రోచ్ రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఈ నెలాఖరుకు పెయింటింగ్స్, రివిట్‌మెంటు, వింగ్ వాల్స్ పనులు పూర్తవుతాయి. జూలై నెలలో ప్రారంభించి పూర్తి స్థాయిలో వంతెనను అందుబాటులోకి తీసుకువస్తాం.

– బి.గౌరీశ్వరరావు, డీఈఈ, ఆర్అండ్‌బీ

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

- రూ.92వేల నగదు సీజ్, 9 మంది జూదరుల అరెస్ట్



పేకాటలో దొరికిన నిందితులతో ఎస్ఐ నారాయణరావు, పోలీస్ సిబ్బంది

నెల్లిమర్ల రూరల్: మండలంలోని పారసాం సమీపంలో పేకాట శిబిరంపై పోలీసులు శుక్రవారం రాత్రి దాడి చేసి 9 మంది పేకాటరాయళ్లను అరెస్ట్ చేసి అధిక మొత్తంలో నగదు సీజ్ చేశారు. ఎస్ఐ పిసిని నారాయణరావు శనివారం అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పారసాం పరిసర ప్రాంతాల్లో పేకాట శిబిరం నడుస్తున్నట్లు ముందస్తు సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలిసి రాత్రి సమయంలో రెక్కీ నిర్వహించామని చెప్పారు. గ్రామ శివారులో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నామని, వారి నుంచి రూ.92,280 నగదు స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు. తొమ్మిది మందిపై కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు నిమిత్తం కోర్టుకు అప్పగించామని వెల్లడించారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా:

పారసాం, చంద్రంపేట, ఎల్ఎన్ పురం, టెక్కలి పరిసర ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. రహదారి నిర్మానుష్యంగా ఉండడంతో తరుచూ సమీప లే అవుట్‌లతో పాటు పరిసర ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసులు పూర్తి స్థాయిలో నిఘా పెట్టి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

అప్పుల బాధతో ఆత్మహత్య

విజయనగరం క్రైమ్: అప్పుల బాధలు తాళలేక ఓ వ్యక్తి పురుగుల మందు సేవించాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. దీనికి సంబంధించి వన్‌టౌన్ పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక కంటోన్మెంట్‌లో నివాసం ఉంటున్న చెన్నా శంకరరావు(30) అప్పుల బాధ తాళలేక, బొగ్గులదిబ్బ సమీపంలో ఉన్న చెట్టు కింద ఈ నెల 15న పురుగుల మందు సేవించాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని కేంద్రాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ ఎస్ఐ గోపాలరావు తెలిపారు.

మహిళా పోలీసులు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఎస్పీ ఎం.దీపిక

విజయనగరం క్రైమ్: మహిళా పోలీసులు అన్ని రంగాల్లోనూ రాణించే విధంగా శిక్షణ తీసుకోవాలని ఎస్పీ ఎం.దీపిక పేర్కొన్నారు. ఇంటిలిజెన్స్, స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటూ పీటీసీలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా శనివారం హాజరయ్యారు. శిక్షణ తీసుకున్న వారంతా తెలివితేటలతో, ఆలోచనలతో అధికారుల మెప్పు పొందాలన్నారు. పీటీసీ ప్రిన్సిపల్ టి.ఆనందబాబు మాట్లాడుతూ ప్రతి జిల్లా నుంచి 8 మంది చొప్పున మొత్తం 52 మంది మహిళా సిబ్బంది వివిధ ర్యాంకుల్లో ఈ శిక్షణకు హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌జీ డిప్యూటీ డైరెక్టర్ డి.ఆశీర్వాదం, పీటీసీ వైస్ ప్రిన్సిపాల్ వివి.అప్పారావు, డీఎస్పీలు వివి.అప్పారావు, సిహెచ్‌వి.రామారావు, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు	(100 గుడ్లు)
విశాఖపట్నం	రూ. 550.00
విజయనగరం	రూ. 554.00
శ్రీకాకుళం	రూ. 554.00

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	60,110–00
బంగారం(22సి. 10గ్రా.)	55,100–00
వెండి (కిలో)	78,800–00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹158	₹286	₹ 296

పోలవరంతో కొండగండ్రేడును సస్యశ్యామలం చేస్తాం..

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

గుర్ల: పోలవరం ప్రాజెక్ట్‌తో గోదావరి జలాలను కొండగండ్రేడు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొండగండ్రేడులో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. గత ప్రభుత్వం మాదిరి సంక్షేమ పథకాలకు జన్మభూమి కమిటీలు చుట్టూ ప్రదక్షిణలు చేయనవసరం లేకుండా పని చేస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలు అమలులో దళారీలు, మధ్యవర్తిత్వం అవసరం లేకుండా అర్హత సాధించిన లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. కొండగండ్రేడు సచివాలయం పరిధిలో నాలుగేళ్లలో సుమారుగా రూ.12 కోట్లు నగదును ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో అందించామన్నారు. భూ సమస్యలకు చెక్ పెట్టేందుకు భూములు రీసర్వేను మరో నెల రోజుల్లో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు సమస్యలు ఉంటే జగనన్న సురక్ష కార్యక్రమంలో తెలియజేస్తే వాటిని పరిష్కారిస్తామన్నారు. ఈనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, బోళ్ల సుబ్రమణ్యం, తోట తిరుపతిరావు, అంబల్ల చిన్నారావు, సర్పంచ్ సారిక గోవింద్, ఎంపీటీసీ మణ్యపురి రామారావు, కెంగువ మధుసూధనరావు, ఎంపీడీఓ కల్యాణి, తహసీల్దార్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

విజయనగరం క్రైమ్: రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి లక్షల రూపాయలు కాజేసిన వైనం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వన్‌టౌన్ పోలీసులు శనివారం అందించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ సమీపంలో నివాసం ఉంటున్న జి.రాధికకు విద్యాశాఖలోగానీ, రెవెన్యూ శాఖలోగానీ ఉద్యోగం ఇప్పిస్తానని కంటోన్మెంట్ సీబీకాలనీకి చెందిన బర్రె కిరణ్‌కుమార్ ఆశ చూపించాడు. ఆమె నుంచి రూ. 2.40 లక్షలు తన అకౌంట్‌కి దఫదఫాలుగా బదిలీ చేయించుకున్నాడు. రోజులు గడుస్తున్నా ఎటువంటి ఉద్యోగం లేకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి, రాధిక పోలీసులను ఆశ్రయించింది. వన్‌టౌన్ ఎస్ఐ ఆర్.గోపాలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి



అభ్యర్థులకు సూచనలిస్తున్న పీటీసీ ప్రిన్సిపాల్ ఆనందబాబు

విజయనగరం క్రైమ్: ఆర్మీలో చేరబోయే అభ్యర్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని పీటీసీ ప్రిన్సిపాల్ టి.ఆనందబాబు పిలుపునిచ్చారు. అగ్నివీర్ పథకంలో భాగంగా ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో ఉత్తీర్ణులైన ఉమ్మడి జిల్లాకు చెందిన 40 మందికి దేహదారుఢ్య పరీక్షలకు సంబంధించి రాజీవ్ క్రీడా మైదానంలో నిర్వహించే ఉచిత రెసిడెన్షియల్ శిక్షణా శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిల్లా వేదికగా వచ్చే నెలలో పోలీస్ శిక్షణా కళాశాల మైదానంలో నిర్వహించే పరీక్షలకుగానూ ఏర్పాటు చేసిన ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులకు ఉద్యోగం పొందేందుకుగానూ కావాల్సిన ప్రత్యేక మెలకువలు, సూచనలు చేసి వారిని ప్రోత్సహించారు. పీటీసీ నుంచి శిక్షణనిచ్చేందుకు ఒక ఆర్ఎస్ఐ, కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేశారు. అభ్యర్థులందరూ ఆర్మీ కొలువులు సాధించాలని ఆకాంక్షించారు.

ఫాదర్స్ డే శుభాకాంక్షలు
ఇంటర్ పాస్ అయిన వారికి B.Sc./ డిప్లమో పారా మెడికల్ నర్సింగ్, BPT, GNM
ఇంటర్ ఫెయిల్ అయినవారికి OT అసిస్టెంట్, GDA కోర్సులు కలవు
Bollineni Medskills
GEMS HOSPITAL CAMPUS
Ragolu, Srikakulam
Ph: 7995013422, 7680945357

భగవంతుని అత్యుత్తమ బహుమతి నాన్న..

– డా।। రమణమూర్తి టి.
చీఫ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ & కీ హోల్ సర్జరీ స్పెషలిస్ట్, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్

అమ్మ ప్రాణం పోసి జీవమిస్తే ఆ ప్రాణానికి వ్యక్తిత్వాన్ని నేర్పి ఈ ప్రపంచాన్ని పరిచయం చేసే తొలి గురువు నాన్న. మనలో ఆనందాన్ని నింపి.. అల్లారుముద్దుగా పెంచి.. మనలోని లోపాలను సరిచేస్తూ.. మన భవితకు పునాదులు వేస్తూ.. మన గమ్యానికి దారి చూపేది నాన్న. మనం తినే తిండి.. కట్టుకునే బట్ట.. చదివే చదువు.. తనవల్లే వచ్చాయని ఒక్క రోజు కూడా భావించని ప్రత్యక్ష దైవమే నాన్న. గెలిచినప్పుడు ఆనందంగా పది మందికి చెప్పుకుని, ఓడినప్పుడు మన భుజం తట్టి గెలుస్తావులే అని దగ్గరికి తీసుకునే వ్యక్తి నాన్న ఒక్కడే. జీవితంలో ఎప్పుడు ధైర్యాన్ని కోల్పోయినాసరే గుర్తుకి వచ్చేది నాన్న. నాన్న చూపిన బాటలో విజయం ఉంటుందో లేదో తెలియదు కానీ అపజయం మాత్రం ఉండదు. భగవంతుని నుండి మనం పొందిన అత్యుత్తమ బహుమతులలో ఒక బహుమతి పేరు నాన్న. అందుకే ప్రతి ఏడాది జూన్ మూడవ ఆదివారాన్ని పితృదినోత్సవంగా జరుపుకుంటున్నాము. చాలా మంది పురుషులతో పాటు స్త్రీలు, ముఖ్యంగా వృద్ధులు పని వత్తిడి, వయసు రీత్యా, వివిధ కారణాలతో ఆర్థరైటిస్ (కీళ్ళ నొప్పులు)తో బాధపడుతున్నారు. వారికి రోబోటిక్ అసిస్టెడ్ కీళ్ళమార్పిడి చికిత్స ద్వారా ఉపశమనం కలుగజేయవచ్చును.

రోబోటిక్ అసిస్టెడ్ కీళ్ళ మార్పిడి వల్ల కలిగే ఉపయోగాలు : 1) కస్టమైజ్డ్ ప్లానింగ్, 2) రోబోటిక్ ప్రెసిషన్, 3) కాన్సిస్టెంట్ పెర్ఫార్మెన్స్.

ఆర్థరైటిస్ అంటే ఏమిటి? రెండు ఎముకలు కలిసి కీళ్ళు తయారవుతాయి. ఎముక చివరి భాగంలో తెల్లని మృదులాస్థి (కార్టిలేజ్) వలన నొప్పి లేకుండా నడవడం సాధ్యమవుతుంది. వయసు వలన, జాయింట్ గాయాల వలన, రుమేటిక్ ప్రాబ్లమ్ వలన ఈ కార్టిలేజ్ అరగడాన్ని ఆర్థరైటిస్ అంటారు.

మోకాళ్ళ అరుగుదల నివారణ మార్గాలేమిటి? శరీర బరువు నియంత్రించుట, మంచి ఆహారం తీసుకోవడం, క్రమ పద్ధతిలో ఫిజియోథెరపి చేయడం.

ఆర్థరైటిస్ లక్షణాలు ఏమిటి? నొప్పి, వాపు, రాపిడి వలన శబ్దాలు, మెట్లు ఎక్కలేకపోవుట, క్రింద కూర్చోలేకపోవడం.

ఆర్థరైటిస్ అందరికీ వస్తుందా? జన్యుపరంగా, వయస్సు, జీవన విధానం మీద ఆధారపడి ఉంటుంది.

ఆర్థరైటిస్‌ను నివారించవచ్చా? పూర్తిగా రాకుండా నివారించలేము. కానీ కొంత వరకు వ్యాధి లక్షణాలు రాకుండా కొన్ని ఏళ్ల పొడిగించవచ్చు.

కీళ్ల మార్పిడి పనిచేస్తుందా? చక్కగా పనిచేస్తుంది. ప్రపంచంలో కొన్ని వందల వేలాదిమంది ఈ ఆపరేషన్ ద్వారా శాశ్వతంగా నొప్పిలేకుండా నిటారుగా నడవగలుగుతున్నారు.

సర్జరీకి ఎంత సమయం పడుతుంది? సుమారు 2 గంటలు.

ఎన్నేళ్లవరకు ఈ ఆపరేషన్ ఉపయోగపడుతుంది? సుమారుగా 20 సం।।లు

రెండింటికీ ఒకేసారి కీళ్ళ మార్పిడి ఎందుకు? తక్కువ ఖర్చు, త్వరగా కోలుకోవచ్చు.

తగిన సౌకర్యాలు భారతదేశంలో లభించేనా? అన్ని సౌకర్యాలు మన వైజాగ్‌లోనే మన సెంటర్ వద్దే లభిస్తున్నాయి. కంప్యూటర్ నావిగేషన్‌తోపాటు ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి రోబోటిక్ కీళ్ల మార్పిడి ఇక్కడే జరుగును.



Q1 Hospitals HEALTH CITY - VIZAG
Centre for Excellence in Joint Replacement Surgeries

డా।। రమణమూర్తి టి.
MS (Ortho) NIMS, FRAS (Germany)
Chief Joint Replacement & Keyhole Surgery Specialist, Consultant Orthopedic Surgeon

ఏమైనా సమస్యలు ఉంటాయా? ఇన్ఫెక్షన్, డి.వి.టి. వంటివి రావచ్చును.

ఆపరేషన్ తరువాత ? 2వ రోజు నుండి నడక ప్రారంభించవచ్చును. క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయాలి. 3 రోజుల్లో ఇంటికి వెళ్లిపోవచ్చు. కుట్లు 15 రోజులు తరువాత విప్పబడతాయి. పేషెంట్ వాహనాలు నడుపవచ్చును, విదేశాలు ప్రయాణించవచ్చును.

కీళ్ళమార్పిడి చికిత్స Q1 హాస్పిటల్‌లో మాత్రమే ఎందుకు చేసుకోవాలి?
- కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలలో ప్రసిద్ధిగాంచిన డా।। రమణమూర్తి టి. గారి నేతృత్వంలో అత్యంత అనుభవజ్ఞులు, నిపుణులైన వైద్యుల బృందం మరియు సిబ్బంది ఉన్నారు.
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్.
- కీళ్ళ మార్పిడికి ప్రత్యేకించి Q1 హాస్పిటల్ నందు ప్రపంచ స్థాయి అడ్వాన్స్‌డ్ లామినర్ ఫ్లో ఆపరేషన్ థియేటర్లు కలవు.
- ప్రపంచ దేశాలలో లభించే ప్రతి కృత్రిమ జాయింట్ (Implant) Q1 హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నవి.
- కీళ్ళ వ్యాధులను నిర్ధారించే అన్ని రకాల రేడియాలజి సదుపాయాలు కలవు.

మన డాక్టర్ రమణమూర్తి టి. గారి గురించి..
- ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిసారిగా రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్‌ను మరియు కంప్యూటర్ నావిగేషన్ టెక్నాలజీని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన డాక్టర్.
- అత్యధిక సంఖ్యలో కీళ్ళమార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ గత 20 సం।। లలో 20 వేలకి పైగా విజయవంతంగా మోకాళ్ళ మార్పిడి చేసిన ఘనత.
- జాయింట్ రీప్లేస్‌మెంట్ & ఆర్థోస్కోపిక్ ఫెల్లోషిప్ – వివిధా యూనివర్సిటీ– బెర్లిన్ – జర్మనీ.
- నాజామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాద్ నందు ఆర్థోపెడిక్ పోస్ట్‌గ్రాడ్యుయేషన్, ఆంధ్రా మెడికల్ కాలేజీలో MBBS.
- అన్ని రకముల జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు (Knee, Hip, Shoulder, Elbow) మరియు Complex Trauma చేయు నైపుణ్యత.
- ఆర్థోస్కోపి (కీ–హోల్ జాయింట్ సర్జరీ) ద్వారా లిగ్మెంట్ రీకన్‌స్ట్రక్షన్ & మెనిస్కస్ రిపేర్.
- అకాడమిక్ ఎక్సలెన్స్ – రాష్ట్ర & జాతీయ స్థాయిలో అనేక ఉత్తమ ర్యాంకులు.

అపాయింట్‌మెంట్ కోసం : 0891-2868686, 9966700002 ADVT



సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION
■ 10th / Inter / Degree Failed (Dont worry) Complete in Short Period and Join for Further Studies in 2023-2024, Pass Guarantee Guidence. Ph : 90599 10102 [V- 1944]

ADMISSIONS
■ ఉచిత విద్య, ఉచిత వసతి SC, ST, BC, మైనార్టీ విద్యార్థులకు ANM,GNM, అనస్థీషియా, రేడియోగ్రఫి,OT,మెడికల్ ఇమేజింగ్,DMLT,మేల్ నర్సింగ్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. 8885999144 [G-245]

PLOT FOR SALE
■ కేవలం 6.5 లక్షలకే 117గ।। స్థలం+విత్ రిజిస్ట్రేషన్ అప్రూవ్డ్ లేఅవుట్ హిల్ వ్యూ అలాగే ప్రహరి గోడ 80ఫీట్ పవర్ బ్లాక్ టాప్ రోడ్స్ ఓపెన్ డ్రైన్స్ వెంటనే ఇల్లు కట్టుకోవడానికి అనువుగా మరియు ఆహ్లాదకరమైన వాతావరణం విజయనగరానికి అతి సమీపంలో, సెల్:9143143818 [S- 1195511]
■ దీపా టౌన్‌షిప్ వారి VMRDA + RERA Plots: 40' రోడ్స్, డ్రైనేజ్, టీ గార్డ్స్, కాంపౌండ్ వాల్ Etc సదుపాయాలతో కలెక్టరేట్‌కు 2 1/2 కి.మీ., JNTU జంక్షన్ + సీతం కాలేజ్ నుండి 1 కి.మీ., కొండ కరకాం గ్రామం ఆనుకొని రెసిడెన్షియల్ ఏరియా తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. ఫోన్: 79931 94136, 81794 20528 [V- 1615]

TO-LET
■ TO-LET Modern 2Bed First floor Portion with AC Car Parking Available, Babametta, Dwaraka Nagar, 5th Line, Cont: 99631 54483. [C-785784]

TO-LET
■ To - Let at Narasimha Nagar, Thotapalem, 2 BHK 2700 Sft individual House, 24 hrs water Supply with Car Parking. Cont : 73867 55022 [V6530]

HOUSE SITE FOR SALE
■ 517 గజాలు మహాలక్ష్మినగర్, 300 గజాలు ప్రదీప్‌నగర్, విజయనగరం. ఫోన్: 93984 79721, 94403 05444 [V-1940]

FLAT FOR SALE
■ 3 BHK WF Flat For Sale. 1425 Sft, Yendada Gated Fully Furnished, Puja Room, A/C Gym, Swimmingpool, Walking Track, Children Park, CC Camara Extra. Include all Sft Rs.5,850/-. Ph: 77320 78736 [V- 794550]

LAND FOR SALE
■ For Sale 163 Acres Single-bit Prime Land, Clear Title, Road-Facing, Close to Vijayawada - Nagpur Express way, Excellent Environment for Living, Business and Agriculture, High Iron Soil. Nawabpet (V), Chityala (M), Bhupalpally (D), Contact: 7675868777, 7207314277, info@amodagroup.com [HA-26811]

COMMERCIAL
■ Bobbili G+4 Floors 6000Sft Any Commercial Utilize @ Gandhi Bomma Main Road. Ph: 7799297779, 9346234992. [HA-93843]

ఇల్లు స్థలం అమ్మకం
■ విజయనగరంలో కణపాక విలేజ్ RTC కాలనీ SBI బ్యాంక్ ఎదురురోడ్‌లో గల Plot No:1 ఇల్లు స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్: 80082 00723 [V-1949]

HEALTH CARE
■ డా।। నిర్మల వంగపండు MD-Gen, Med (DM-Neuro) Jimper మొదడు, నరములు, వెన్నముక వ్యాధి నిపుణులు. ఆదివారం నుండి శుక్రవారం వరకు 9 a.m to 6 p.m చూసెదరు. నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్, VZM. Appointment No : 63054 71147 [V- 1639]

BUSINESS OFFER
■ ద్వారక ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్:9310515624, 8800496710. [DA-37247]
■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034424384 [H-189201]

WANTED
■ న్యూ వాసవాము షాపులో పనిచేయుటకు అమ్మాయిలు కావలెను. విజయనగరం టౌన్ లిమిట్స్ వాళ్ళకు మాత్రమే టైమింగ్స్ ఉదయం 6 నుండి మధ్యాహ్నం 2వరకు మరియు ఉదయం 10 నుండి రాత్రి 9వరకు 9143143818 [S- 1195510]
■ ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీలో పనిచేయుటకు విజయనగరం (Ice Factory, Ringroad) నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (M/F) కావలెను. 10th Class, PF & ESI. కలదు. ✆ : 83280 82581, 94937 85599 [R-1234178]
■ ప్రముఖ స్టీల్ సామాన్ల షాప్ నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. ఎంజీ రోడ్, దాబతోట, విజయనగరం. జీతం : 9,000/- to 10,000/-. విజయనగరం లోకల్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఫోన్: 90320 61881 [V- 1943]
■ అతి సులువుగా ఫలితాలు పొందుతూ ప్రతి నెలా లక్షకు పైగా సంపాదించుకోగల టెలికాలింగ్ నందు స్త్రీ/పు, పార్ట్/ ఫుల్ టైం వర్క్ చేయుటకు వెంటనే కావలెను. సంప్ర : 79959 78849 [V- 794549]
■ ప్రముఖ TV Channel నందు జిల్లాల వారిగా పనిచేయుటకు Marketing Executives, Reporters, Editors, Anchors & Writers కావలెను. ఫోన్: 87904 71707, 0891-3527197 [V- 794467]
■ విశాఖపట్నంలో ప్రముఖ ఓల్డేజ్ హోమ్‌కి వృద్ధులకు సేవ చేయుటకు 24 గంటలు ఆడ/మగ & వంట మనిషి (స్త్రీ) కావలెను. ఉచిత భోజనం & వసతి ఇవ్వబడును. ఫోన్: 99899 93756 [V-799]
■ చెన్నై అసురన్ సోప్, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 73965 77077. [T-149]
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీ/పు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్‌బాయ్స్, నర్సులు, వంటవారు,RMP. Dr. Q.5th- Degree, 10-30 వేలు జీతం, భోజనం+రూం ఫ్రీ, Hyd. 7993583999 [HA-308]
■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, భార్యా-భర్తలు, డ్రైవర్స్,సాయి మందిరములో పూజారి కావలెను. ఫోన్ : 9391036931, 9246585901. [HA-11235]
■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర।। 9391912949, 040-40123376. [H-788703]
■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవచేయుటకు Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 26,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ఫోన్ : 9966568882, 9963489661. [HA-307]
■ లేపాక్షి హెల్త్ కేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం, జీ: 18K. ఏజెంట్ కమీషన్ 6K ఫోన్: 9640400073. [HA-294]
■ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో వర్క్ చేస్తూ నెలకు 35,000/- వరకు సంపాదించవచ్చు. 100% ఎటువంటి ఫీజులు ఉండవు. పార్ట్ / ఫుల్ టైం. ఫోన్ : 89784 98206 [V- 794648]
■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు 10th, to డిగ్రీ చదివిన ఫ్రెషర్స్ Female కంప్యూటర్ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ ప్రోసెసింగ్ మేనేజర్స్ కావలెను. ఫోన్ : 93938 98904 [V-794566]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.